


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



బుధవారం 18 ఫిబ్రవరి 2026 6 పేజీ

## కామారెడ్డికి పట్టిన శని షబ్బీర్ అలీ

- దొంగలు దొంగలు కలిసి ఆస్తులు పంచుకున్నట్లు ఉంది
- షబ్బీర్ అలీ, గంప గోవర్ధన్ వస్తే మళ్లీ మాస్టర్ ప్లాన్, ప్రజా దర్బార్ లాంటివి పుట్టుకోస్తాయి
- షబ్బీర్ అలీ తమ్ముడు నహీం స్కాముల చిట్టా ప్రజలందరికీ తెలుసు
- ఫోన్ టాపింగ్, ఫార్ములా కేసులు ఎటుపోయాయి..!
- షబ్బీర్ అలీపై తీవ్రస్థాయిలో మండిపడ్డ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డికి పట్టిన శని షబ్బీర్ అని, దొంగ సారా అమ్మిన షబ్బీర్ అలీకి ఆస్తులు ఎక్కడినుండి వచ్చాయని షబ్బీర్ అలీ తీరుపై కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఫైర్ అయ్యారు. కామారెడ్డి బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదిమందికి ఆదర్శంగా ఉండాల్సిన నాయకుడు పర్మిషన్ లేకుండా ఇంటిని నిర్మించాడన్నారు. దొర, నవాబు, ఫకీర్ వేషం వేసుకొని మైనార్టీలకు సైతం న్యాయం చేయలేదన్నారు. తనపై తప్పుడు (మిగతా 2లో)



## ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ, ఇతర అంశాలపై సీ.ఈ.ఓ సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, 2002 వివరాలతో, ప్రస్తుత వివరాలు సరిపోలుస్తూ మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ లు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరుగుతూ, ఈ ప్రక్రయను పూర్తి చేసేలా చూడాలన్నారు. రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకుని, మ్యాపింగ్ ప్రక్రియకు సహకారం అందించేలా కృషి చేయాలని అన్నారు. తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా రోజువారీగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి (మిగతా 2లో)



## ఈనెల 20న రాష్ట్రహార కమిషన్ చైర్మన్ పర్యటన

- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ హైదరాబాద్ సభ్య కార్యదర్శి, చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, శారద, భారతి, జ్యోతి లు ఈ నెల శుక్రవారం 20.02.2026న కామారెడ్డి జిల్లాను సందర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ -2013 కింద అమలవుతున్న పథకాల పై క్షేత్ర పర్యటనలు నిర్వహించి, సంబంధిత పౌర సరఫరాల సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని, సందర్శన , సమీక్ష సమావేశం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఐడిఓసి మీటింగ్ హాల్ లో మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలి

- మహిళా సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



పల్లెల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తూ, మహిళా శక్తి సామర్థ్యాలను చాటాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా సర్పంచుల అధికారాలు, విధులు, బాధ్యతల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు కొనసాగే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సర్పంచులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ (మిగతా 2లో)



## మద్యం తాగి డ్రైవ్ చేస్తే భవిష్యత్తే ప్రమాదం

- 68 మందికి కోర్టు శిక్షలు- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల ప్రాణాలను రక్షించడం లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇలాంటి నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 58 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరికి కోర్టు శిక్షలు విధించగా, అందులో 04 మందికి 15 రోజుల (మిగతా 2లో)

# కామారెడ్డికి పట్టిన శని షబ్బీర్ అలీ

*(1 పేజి తరువాయి)*

ఆరోపణలు చేసిన షబ్బీర్ అలీ దమ్ముంటే ఈద్గా, దర్గా సాక్షిగా తమ భార్య పిల్లలను తీసుకొని రావాలని, తాను సైతం కుటుంబంతో వస్తానన్నారు. కళాశాలపై మాట్లాడిన షబ్బీర్ అలీ ఒక గజం అమ్మినట్లు చూపిస్తే, తాను గుండు, మీసం తీసుకుంటానని సవాల్ విసిరారు. కామారెడ్డిలో అంగూర్ తోట కబ్జా, ఫంక్షన్ హాల్ కబ్జా, గోడౌన్లకు పాస్ బుక్ కులు ఇవ్వకుండా వెనుక భాగాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. మాస్టర్ ప్లాన్ రూపొందిస్తే ఓ రైతు చనిపోతే కనికరం లేకుండా షబ్బీర్ అలీ, గడ్డం చందు ఆ భూములను వెనకేసుకున్న చరిత్ర వారిది అన్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా తమ భూమి ఉన్న స్థలాన్ని మార్చి, కబ్జాలు సెటిల్మెంట్లకు కేరాఫ్‌గా మారారన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సమయంలో కైలా శ్రీనివాస్ గడ్డం చందు, మామిండ్ల లక్ష్మి, పిప్పిరి సుష్మాల వద్ద చైర్మన్ ల కోసం డబ్బులు తీసుకున్న చరిత్ర షబ్బీర్ అలీదే అన్నారు. తాను కాంగ్రెస్ లో ఉన్న సమయంలో సైతం తన వద్ద సైతం 18 లక్షలు తీసుకున్న చరిత్ర షబ్బీర్ అలీకి ఉందని అన్నారు. పురపాలక సంఘం ఎన్నికలలో గెలిచామని విర్రవీగుతున్న షబ్బీర్ అలి పదిమందికి ఆదర్శంగా ఉండాలి కానీ పక్కదారి పట్టించే ప్రయత్నం చేయొద్దన్నారు. శివునూర్ లో ఉన్న భూమి ఎవరిదని, హైదరాబాదులో 100 కోట్ల స్కాం చేసిన చరిత్ర షబ్బీర్ అలీదేనన్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డికి సైతం తెలియజేస్తానని తెలిపారు. ముస్లింలలో సైతం పేదవారికి తాను ఎల్లవేళలా అండగా ఉన్నానని, చేసిన సహాయం చెప్పుకోలేదన్నారు. దొంగలు దొంగలు కలిసి ఉర్లు పంచుకున్నట్లు, దొంగకు దొంగకు తోడై ఆస్తులు అమ్మిన చరిత్ర షబ్బీర్ అలికే దక్కుతుంది అన్నారు. కామారెడ్డిలో అధికారులు అవినీతికి పాల్పడితే తాటతీస్తానని, లంచగొండితనం పోయి అధికారులు నిజాయితీగా పనిచేయాలన్నారు. వక్ఫ్ బోర్డు కోసం కోర్టుకు పోయింది నువ్వు కాదా అని, ఫోన్ టాపింగ్ కార్ ఫార్ములా కేసు ఎటుపోయాయని ప్రశ్నించారు. గూడెం శీను, పండ్ల రాజులకు ఏం చేశావని, నమ్ముకున్న వారిని వెన్నుపోటు పోటు పొడిచే రకం నీకే దక్కుతుందన్నారు. తాను కామారెడ్డి అభివృద్ధికి 40 కోట్లు తెచ్చిన ఏనాడు ఫోటోల కోసం, శంకుస్థాపనల కోసం ఫోజులు ఇవ్వలేదన్నారు. సొమ్ముకొడిది, సోకొకడిది అన్న చందంగా మారిందని రమణ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో కబ్జాలు చేసే నువ్వు, మీ తమ్ముడి చరిత్ర ఆధారాలతో సహా తన వద్ద ఉందని రామరెడ్డి రోడ్డులో గల 26 ఎకరాలు బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో షబ్బీర్ అలీ పక్కన ఉన్న ఏ ఒక్క కార్య కర్తను బాగుపడకుండా చేస్తున్నాడన్నారు. ఇందిరా చౌక్ లో విగ్రహం పెట్టడానికి 2 లక్షలు తీసుకున్నది వాస్తవం కాదా అని, నేను చెయ్యని తప్పులు ఆరోపిస్తే వీపు సున్నం చేస్తానన్నారు. కామారెడ్డి మున్సిపల్ సమావేశానికి సైతం మీడియాకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, మోటూరి శ్రీకాంత్, కుంట లక్ష్మారెడ్డి, సుజిత, యడారం ప్రియాంక, భాను ప్రకాష్, రాహుల్, ప్రీతి జైన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలి

*(1 పేజి తరువాయి)*

రిజర్వేషన్లకు సార్థకత చేకూర్చాలని హితవు పలికారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, గ్రామ ప్రథమ పౌరులుగా గౌరవాన్ని పెంపొందించుకోవాలని, ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని అన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, కస్తుర్బా గాంధి విద్యాలయాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు వంటి వాటిని సందర్శిస్తూ, ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని సవరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల ప్రగతి కోసం సర్పంచ్ లకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. బాల్య వివాహాలు వంటి దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని సూచించారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన 10 మంది సర్పంచులను ఉత్తమ సర్పంచులుగా ఎంపిక చేసి సన్మానిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగాదేవిపల్లి సందర్శనకు అధ్యయన యాత్ర కోసం పంపిస్తామని అన్నారు. శిక్షణా తరగతులలో చెప్పే ప్రతి అంశాన్ని చక్కగా ఆకళింపు చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ ప్రతి ఒక్కరూ ఉత్తమ సర్పంచులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, ఏ.ఓ రాజాబాబు, డీ.ఎల్.పీ.ఓలు, ఆయా గ్రామాల మహిళా సర్పంచులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు..

**సూర్య నవీపేట్**



తెలంగాణ సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసి, ఆస్పత్రి ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు అల్లం రమేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ముందుగా 72వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధకుడిగా కీర్తి గనించిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని ప్రజా, రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పదేళ్ల పాలన కొనసాగిందని, రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వం కావాలంటూ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. మళ్లీ రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న, రమేష్, గైని సతీష్, ఈర్నాల స్వామి, ఓడ్డే రవి, బబ్లు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.

**సూర్య,బీర్కూర్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి బాజిరెడ్డి గోవర్ధన్ ల జన్మదిన వేడుకలను బీర్కూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా కామప్ప చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని, రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జుబేర్, నార్ల రత్నకుమార్, దుద్దాల అంజిరెడ్డి, గాండ్ల కృష్ణ, గ్రామ అధ్యక్షుడు బాలకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

*(1 పేజి తరువాయి)*

మాట్లాడుతూ, 2002 ఓటర్ లిస్టు ప్రకారం కొత్త ఓటర్ లిస్టు మ్యాపింగ్ త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో కొంత జాప్యం జరిగిందని, ప్రస్తుతం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశమై ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ పై సూచనలు చేశారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ చేసుకోని వారిని గుర్తిస్తూ, వెంటనే మ్యాపింగ్ పూర్తి చేసేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, కిరణ్మయి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి డ్రైవ్ చేస్తే భవిష్యత్తే ప్రమాదం

*(1 పేజి తరువాయి)*

జైలు శిక్ష19 మందికి ఒక రోజు జైలు శిక్ష అదనంగా మొత్తం 95,500/- జరిమానా విధించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ,ప్రతిరోజూ మీరు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మీ కుటుంబ సభ్యులు చెప్పే 'జాగ్రత్తగా వెళ్లండి' అనే మాటలో మీపై ఉన్న ప్రేమ, మీరు క్షేమంగా తిరిగి రావాలనే ఆశ దాగి ఉంటుంది. కానీ రోడ్డుపై చేసే ఒక చిన్న అజాగ్రత్త ఆ కుటుంబాన్ని జీవితాంతం విషాదంలోకి నెట్టివేస్తుంది. రోడ్డు ప్రమాదం అనేది కేవలం ఒక వార్త మాత్రమే కాదు... అది ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి మౌనం, ఒక చిన్నారి జీవితాంతం మిగిలే బాధ. మీ క్షణిక ఆనందం కోసం మద్యం సేవించి వాహనం నడిపి, మీతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదు. ఇది మీ భవిష్యత్తు మరియు కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలి. ప్రజల ప్రాణ రక్షణే మా ప్రధాన లక్ష్యం.

## బాన్సువాడలో దొంగతనం ఘటన..

**- కారు అద్దాలు పగులగొట్టి రూ.8 లక్షలు చోరీ.**

**సూర్య బాన్సువాడ**




కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ పట్టణం తాడ్కోల్ రోడ్డులో మంగళవారం సాయంత్రం దొంగతనం జరిగింది. షాపింగ్ కోసం కారు పార్క్ చేసిన సమయంలో గుర్తు తెలియని దుండగులు కారు అద్దాలు పగులగొట్టి అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు.బిచ్కుంద మండలంలోని హజ్గుల్ గ్రామంకు చెందిన మాధవరావు తన కారును రిలయన్స్ మార్ట్ వద్ద పార్క్ చేసి షాపింగ్‌కు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి కారు అద్దాలు ధ్వంసమై ఉండటంతో పాటు కారులోని బ్యాగులో పెట్టిన రూ. 8 లక్షలు మాయమైనట్లు గుర్తించారు.వెంటనే పోలీసు లకు ఫిర్యాదు చేయగా, వారు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. దుండగుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు సమాచారం.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య మాక్లూర్**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపు రంజిత్ కుమార్ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గనించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపు రంజిత్ కుమార్,మాక్లూర్ మాజీ సర్పంచ్ అశోక్ రావు,బిఆర్ఎస్ నాయకులు కోక హైమద్,తాజోద్దీన్, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు ప్రజా పోరాటంలో భాగమే

**- బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్ పి జిల్లా అధ్యక్షురాలు -సబ్బని లత**

**సూర్య ఇందూర్**




దశాబ్దాలుగా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలే ఎజెండాగా ఉద్యమిస్తున్న ప్రజా ఉద్యమకారినిగా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 37 డివిజన్ కార్పొరేటర్ గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ప్రజలు ఓట్లు వేసి గెలిపించి కార్పొరేషన్ కు పంపకపోయినా 37 డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా కృషి చేస్తానని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత హామీ ఇచ్చారు. ఈరోజు సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ప్రజా ఉద్యమంలో భాగంగా చూస్తామని సబ్బని లత తెలిపారు. డబ్బులు, మద్యం ప్రభావం నుండి ప్రజలు విముక్తి చెందే వరకు ప్రజా ఉద్యమ నాయకులు చట్టసభలకు వెళ్ళడం కష్టతరమైన నేపథ్యంలో ప్రజా సమస్యపై మరిన్ని ఉద్యమాలు నిర్మిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆధిపత్య కార్పోరేట్ దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడం లో ముందు వరుసలో ఉంటానని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత తెలిపారు. ఈరోజు సుభాష్ నగర్‌లో గల బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ నగర అభివృద్ధి కోసం ప్రజలను కూడగట్టి ప్రజా క్షేత్రంలో ఉద్యమిస్తామని సబ్బని లత తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాటల అనిల్ కుమార్, జిల్లా కమిటి సభ్యులు రాధా లు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో జన్మదిన వేడుకలు

**సూర్య బాన్సువాడ**




అనాథాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించి మానవత్వానికి అద్దం పట్టారు. బాన్సువాడ మండలం దేశాయిపేట గ్రామ సర్పంచ్ భూనేకర్ జ్యోతి ప్రకాష్‌ల మనవడు మన్విత్ పుట్టినరోజు సందర్భంగా మోస్రా మండలం చింత కుంటలోని అనాథాశ్రమంలో ప్రత్యేక కార్యక్రమాలు చేప ట్టారు. ఈ సందర్భంగా బర్త్‌డే బాయ్ మన్విత్ తల్లిదండ్రులు గుండాజి సుజి త్, మౌనికలు అనాథాశ్రమంలో ఉన్న వృద్ధుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వృద్ధులతో కలిసి భోజనం చేసి వారి ఆశీస్సులు పొందారు. అంతేకాకుండా అవసరమైన రగ్గులను వృద్ధులకు పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నా రు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి ప్రకాష్ మాట్లాడుతూ, "చిన్నారుల పుట్టినరోజులను వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో మాన వత్వం, సేవాభావం పెంచు తాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని చూసిన గ్రామస్థులు, అనాథాశ్రమ నిర్వాహకులు కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు.

## మున్సిపలు ఎన్నికలో సత్తా చాటిన బీసీ లు

**సూర్య బాల్కొండ / మెండోరా**




గతంలో సర్పంచ్ ఎన్నికల్లో ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అధికారికంగ 17.33% ప్రకటించిన గాని రాష్ట్ర వ్యాప్తంగా 52%ఎన్నికల్లో విజయం సాధించినరు. అలాగే పట్టణంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో 61% బీసీ లు గెలిచినారు. అంటే గ్రామీణ ప్రాంతం లో గాని, పట్టణ కేంద్రం లో గాని బీసీ లలో చైతన్యం వచ్చినది అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లకు తెలిసిపోయినది. బీసీ ల రిజర్వేషన్ ఆపాలని కోర్ట్ లో కేసు వేసిన బట్టెంగారి మాధవ రెడ్డిని కౌన్సిలర్ గా బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి పోటీ చేసిన, 2 కోట్లు ఖర్చు చేసిన గాని కౌన్సిలర్ గా పరాజయం చెందినరు. ఇప్పటికైనా అగ్ర కులాలకు చెందిన వారు గమనించాలి. మొత్తం 60% ఉన్న దీజ లు హక్కుల కోసం ప్రభుత్వం తో పోరాడుచున్నారు. కానీ మీరు 10% జనాభా లేని వారు మాతోని ఇప్పటికైన పెట్టు కోవద్దు. మెమెంతో మాకు అంత అనే నినాదంతో శాంతి యుతంగా పోరాడుచున్నాము. అంతే గాక ఇదే ఐక్యత ఉండి రానున్న జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికల్లో కూడ బీసీ లు సత్తా చాటాలి అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ఒక ప్రకటనలో తెలియజేసారు.

## వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి

**సూర్య మోపాల్**

అమెరికాతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసుకున్న వాణిజ్య ఒప్పందం భారత వ్యవసాయ రంగానికి ఉరి తాడుల మారుతుందని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య ఆరోపించారు. మోపాల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అగ్గు ఎర్రన్న, చిన్న గణేష్, చిన్న మల్లయ్య, రాజకుమార్ ఉన్నారు.

## తాడ్వాయి లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**- రవాణ శాఖ అధికారి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు, జిల్లా ఉన్నత పాఠశాల లో రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణపై మంగళవారం విస్తృత అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఏ ఎం వి ఐ Sk. మహమ్మద్ రఫీ, కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసం గించారు. ఈ సందర్భంగా ఏ ఎం వి ఐ Sk. మహమ్మద్ రఫీ మాట్లా డుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటిం చాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. K. ఉదయ్ కుమార్ఏ ఎం వి ఐ గారు రాహ్‌వీర్ స్కీమ్ మరియు గుడ్ సమారిటన్ చట్టం గురించి తెలిపారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.

## కెమికల్ పరిశ్రమలకు అనుమతులు ఇవ్వవద్దు

**సూర్య- బిక్కనూర్**



మండలంలో ఎలాంటి ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వవద్దని, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు నిర్ణయించారు. మంగళవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఐదు గ్రామాల సర్పంచులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ భావితరాలను దృష్టిలో పెట్టుకొని ఫార్మా కంపెనీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వవద్దని కోరారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమ వల్ల ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటు చేసే ఫ్యూజన్ కంపెనీకి అనుమతులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు కంపెనీలు ఏర్పాటు కాకుండా ఉద్యమించాలన్నారు. అన్ని గ్రామ ంచాయతీలలో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి కలెక్టర్ వినతి పత్రాలు అందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ కోదూరి సాయ గౌడ్, అయ్యవారిపల్లి సర్పంచ్ జాల సత్యం, మల్లుపల్లి సర్పంచ్ మాలే నారాయణ, కాచాపూర్ సర్పంచ్ పాలమాకుల జ్యోతి, సంతోష్ గౌడ్, కంచర్ల సర్పంచ్ గొల్ల అరుణ, పెద్ద మల్లారెడ్డి ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంత రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు


**సూర్య నసురుల్లాబాద్.**



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి భారత్ రాష్ట్ర సమితి అధినేత కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నస్రుల్లాబాద్ మండలంలోని నెమలి సాయిబాబా మందిరంలో కేసీఆర్ పేరున ప్రత్యేక అర్చన చేపట్టగా, పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలలో చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు అంజి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు గాండ్ల కృష్ణ,మట్ట రమేష్, సూరి, గుడిసెల నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, మైలారం మాజీ సర్పంచ్ మహేందర్, వెంకట్ సార్, లక్ష్మణ్, రమేష్, భూమయ్య, రాము కుమార్, సాయిలు, రాజు రాథోడ్, షఫీ, దత్తు అక్టర్, అల్లం రాములు, భాస్కర్, పోచయ్య, గంగాధర్, కార్తీక్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. కేసీఆర్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను నిలదీయండి


**సూర్య- బిక్కనూర్**



గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులను నిలదీయాలని, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు శ్రీధర్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. మంగళవారం మండలంలోని భాగిర్తపల్లీ గ్రామ బిజెపి నాయకులు ఇటీవల కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ గా గెల్పొందిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరికీ తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి అధ్యక్షుడు గంగయ్యగారి యాదగిరి, వార్డు సభ్యుడు గాంద్ర రాజకుమార్, పార్టీ సీనియర్ నాయకులు కుమార్ స్వామి మహేష్ తదితరులు ఉన్నారు

## పెద్దమల్లారెడ్డిలో మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గ్రామ సర్పంచ్ కోదూరి సాయ గౌడ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంత్ రెడ్డి మాట్లాడు తూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పార్టీని స్థాపించి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని, ఆయన అవసరం రాష్ట్ర ప్రజలకు ఉందని, రానున్న రోజులలో మరోసారి కెసిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు కానుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నలికే రాజు,ఎల్లంరాజ్ పార్టీ సీనియర్ నాయకులు మంద లింగం,సత్తురీ రాజలింగం. గోల్కొండ రాములు,వడ్ల బ్రహ్మచారి, రామ స్వామి. పబ్బ బాలాజీ,పట్లోరి ప్రశాంత్ రెడ్డి. వడ్ల శ్రీనివాస్ ఈరస్వామి. మంగలి లక్ష్మణ్. కారే రవి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## బిక్కనూరులో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో మంగళవారం అమావాస్య సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద అమావాస్య అన్న ప్రసాద సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అమావాస్య అన్నదాన సేవా సమితి సభ్యులు వలిపిశెట్టి కైలాసం, సామల భరత్ కుమార్, జగదీశ్వర్, మల్లేశం, సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీధి రౌడీలా మాట్లాడుతున్నావు

## –నీ బండారం బయటపెడతాం -కామారెడ్డి ఎమ్మెల్యే పై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి నియోజకవర్గంలో రాజకీయ సెగలు రాజుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్లరాజు, ఐరె నీ సందీప్, చందుమాట్లాడారు.మున్సిపాలిటీ చేజారిందన్న ఫ్రస్టేషన్‌లో ఎమ్మెల్యే ఒక సైకోలా ప్రవర్తిస్తున్నారని, ప్రజాప్రతినిధి హోదాను మరచి వీధి రౌడీలా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తీరుపై ధ్వజమెత్తారు. షబ్బీర్ అలీపై ఆరోపణలు చేస్తే సహించం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పై ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. "షబ్బీర్ అలీ వారి కుటుంబ సభ్యులు చట్టబద్ధంగా డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేశారు తప్ప, ఎవరినీ బెదిరించి కబ్జాలు చేయలేదు అన్నారు. షబ్బీర్ అలీ కాలి గోటికి కూడా సరితూగని వ్యక్తివి, నీవు చిల్లర మాటలు మాట్లాడటం మానుకోవాలి. మర్యాద తప్పితే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా అదే స్థాయిలో సమాధానం చెప్తారు" అని హెచ్చరించారు.ఎమ్మెల్యే 'కబ్జాల' చిట్టా ఇదే.. (ఆధారాలతో సహా)!



ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గత చరిత్రను సాక్ష్యాధారాలతో సహా కాంగ్రెస్ నాయకులు ఎండగట్టారు:రిటైర్డ్ ఉద్యోగుల భూమి కబ్జా: తన విద్యాసంస్థ పక్కన ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల భూమిని కబ్జా చేసి ప్రహరీ గోడ కట్టారని, కోర్టు ఆర్డర్లను సైతం లెక్కచేయకుండా 30 వేల గజాల భూమిని బెదిరించి 3 వేల గజాలకు తగ్గించలేదా? అని ప్రశ్నించారు.కర్షక్ విద్యాసంస్థల కుంభకోణం: రైతుల బిడ్డల కోసం సేకరించిన 260 ఎకరాల భూమిని అరోరా ఇంజనీరింగ్ కాలేజీకి దారదత్తం చేసి, ఆ భూములను బ్యాంకులో కుదవపెట్టి రూ. 7 కోట్లు తీసుకున్నది వాస్తవం కాదా? అని నిలదీశారు. ఫోర్జరీ సంతకాలపై కోర్టు కేసులు ఉన్న విషయం గుర్తు చేశారు.జపాన్ పర్యటన మిస్టరీ: "మూడు నెలల క్రితం జపాన్ పర్యటన వెనుక అసలు కథ ఏంటి? అక్కడ ఏం చేశావో సెకండ్ ఎపిసోడ్‌లో నీ బండారం బయటపెడతాం" అని హెచ్చరించారు. రోడ్డు నిర్మాణం వెనుక కమీషన్లు: టేక్రియాల్ నుండి లింగాపూర్ 100 ఫీట్ల రోడ్డును ఎమ్మెల్యే కాకముందు అడ్డుకున్న వ్యక్తివి, ఇప్పుడు ముందుండి ఎందుకు వేయిస్తున్నావు? అందులో నీకు ఎంత ముట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు.వరుస మోసాలు – బెదిరింపులు

ఎమ్మెల్యే తన సొంత మిత్రులను, వ్యాపార భాగస్వాములను కూడా వదలలేదని నాయకులు ఆరోపించారు: టీవీ కేబుల్ నెట్వర్క్ పేరుతో పార్టీ నాయకులను నట్టేట ముంచారని.అశోక్ నగర్ కాలనీకి చెందిన ఒక అమాయకుడి ఇంటి కాగితాలు బ్యాంకులో పెట్టి రూ. 20 లక్షల అప్పు చేసి, తీర్చలేక పారిపోయారని.అంతంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 146లో 1 ఎకరం 12 గుంటల భూమిని 'రైస్ పుల్లింగ్' పేరుతో నరసింహారెడ్డి అనే వ్యక్తిని మోసం చేసి కబ్జా చేశారని బాధితులు వాపోతున్నారని తెలిపారు. దమ్ముంటే సీఎస్ఐ గ్రౌండ్‌కు రా!

"అధికారులకు నోటితో కాదు చేతితో పని చెప్తా అంటున్నావు..నాపై ప్రెస్ మీట్ పెడితే కొడతా అంటున్నావు.. దమ్ముంటే రా! ఎవరిని కొడతావో, ఎక్కడికి రమ్మంటావో చెప్పు.. మేము సిద్ధం" అంటూ కాంగ్రెస్ శ్రేణులు బహిరంగ సవాల్ విసిరారు.ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోతే ప్రజలే నీ బట్టలు ఊడదీసే రోజు దగ్గరలోనే ఉందని, నిన్ను ఎర్రగడ్డకు తరలించే సమయం ఆసన్నమైందని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు అంజద్, మాజీద్, లడ్డు, సిద్ధిక్, కళ్లెం సత్యం, యూనిస్, వాజీద్, అనంతరెడ్డి, గంప ప్రసాద్, జమీల్, విద్యార్థి నాయకులు సందీప్, చందు, తుడుము ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేటలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య నాగిరెడ్డిపేట్**



బీఆర్ఎస్ అధినేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.. గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్, ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, పేరుపల్లి సాయిబాబా లు బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని కోరారు. కేసీఆర్ భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాడి గ్రామ సర్పంచ్ మహేందర్, నాయకులు రాజారెడ్డి, బాబురావు, నారాయణ, ఎండి ఫరీద్, విజయ్, దుర్గయ్య, గోపాల్, పరిశోధన్ రెడ్డి, రాజు, పిక్లా నాయక్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి

### - ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి

**సూర్య,బీర్కూర్**




ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు. బీర్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులకు, మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సరైన ప్రణాళికలతో విద్యార్థి ముందుకు సాగాలని, చదువుతోనే సమాజంలో గౌరవ, మర్యాదలు ఉంటాయని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి కష్టపడి ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మతేజ, మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ నాయకులు బసవరాజ్, ఉపాధ్యాయులు రంజిత్,చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతె గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఎస్ఐ దీపక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ వజీర్ సుజాత బాయ్ అశోక్ రావ్,పాలకవర్గ సభ్యులు చొరవ తీసుకొని గ్రామంలో ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు.దొంగతనాలను నివారించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయని సర్పంచ్ పాలకవర్గ సభ్యులను ఆయన అభినందించారు.మోతే గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ ను సన్మానించిన సీనియర్ జర్నలిస్టులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కాసర్ల గోదావరి స్వామి గారిని మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాసర్ల గోదావరి స్వామి మాట్లాడుతూ కేవలం కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని పార్టీలు వేరైనా కామారెడ్డి అభివృద్ధి కొరకే తమ పార్టీ పనిచేస్తు ందని ఆయన అన్నారు. తమను మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న ందుకు కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లకు పట్టణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ముసర్ల శ్రీనివాస్ రెడ్డి మొగుళ్ళ దశ గౌడ్ ఎన్.సిద్దిరాములు దేవసేన రజనీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ కళాశాల విద్యార్థులకు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పేరుపల్లి సాయిబాబా గోపాల్ పేట్ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ తో కలిసి మంగళవారం పరీక్షా సామాగ్రిని వితరణ చేశారు. కళాశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మంచి బహుమతులను అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆరేటి రాంప్రసాద్, నాయకులు దుర్గేష్, గోపాల్, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి స్వామి ని సన్మానించిన విద్యుత్ నగర్ సిండికేట్ సభ్యులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన దేవునిపల్లి లోని విద్యుత్ నగర్ కాలనీ సిండికేట్ సభ్యులు మంగళవారం రోజున నూతనంగా ఎన్నికైన కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి స్వామిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాసర్ల గోదావరి స్వామి మాట్లాడుతూ ప్రజలను దృష్టిలో పెట్టుకొని 12వ వార్డుతో పాటు కామారెడ్డి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ కమిటీ అధ్యక్షులు రాజకుమార్ సభ్యులు వైద్య శేష రావు, వేణుగోపాల చారి, లక్ష్మణ్, సిద్ది రాములు, శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, ఏసప్ప, దత్తు, శంకర్ నాయక్, గల్లి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భీమా యోజన చెక్ పంపిణి

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండలం దొన్కల్ గ్రామానికి చెందిన సుద్దాల రాజ గంగారాం కుటుంబానికి మంజూరైన భీమా చెక్కును అధికారులు మంగళవారం అందచేశారు. నెల క్రితం అనారోగ్యం వలన రాజ గంగారాం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సీఎఫ్ ఎల్, కౌన్సిలర్లు స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ కు వివరాలతో కూడిన సమాచారం అందచేశారు. మృతునికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా ఉందని తెలిపారు. వివరాలు పరిశీలన చేసిన బ్యాంకు మేనేజర్ నామిని అయిన మృతుని భార్య లత కు 2 లక్షల రూపాయల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అశోక్, బ్యాంక్ మేనేజర్ ఉమా, మాట్లాడుతూ 18 నుండి 70 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, భీమా యోజన, పథకాలలో చేరి లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య సభ్యులు స్వరుపదీప, సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ డి. సుధాకర్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కలం కార్మికులు

# సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన

**సూర్య ఇందూర్**




కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడి టేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటిం చినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపా నల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా... అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందు లకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వ ర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకురుణ సదు పాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయ కులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండు రంగారావు, పద్మనాభ రావు, యర్రమిల్లి రామారావు, హైదరా బాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,శంకర్, శివకుమార్, సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, చింత విజయ్, యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బీసీ క్యాలెండర్ ఆవిష్కరణ

**- జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి జక్కుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ... బీసీ వర్గాల సంక్షేమం కోసం సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్, 4వ వార్డ్ కౌన్సిలర్ మంజుల శంకర్, 12వ వార్డు కౌన్సిలర్ ఎరుకల దశరథం, సోమర్యాగడి తండా సర్పంచ్ ప్రియాంక గణేష్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు నీల సిద్ధిరాములు, ప్రముఖ పత్రికా రిపోర్టర్ నీల రవి, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ చూపిన నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకం

**సూర్య నాగిరెడ్డిపేట్**




తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చూపిన నాయకత్వం దేశానికే స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జెడ్పిటిసిల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు, రాష్ట్ర అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి ఎంతో కొనియాడదగిందని పేర్కొన్నారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో చిరకాలం జీవిస్తూ తెలంగాణ తన అమూల్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం పేదలకు అన్నదానం, పండ్లు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురు వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్ష ఒక్కొక్కరికి 1100 జరిమానా

**సూర్య ఎల్లారెడ్డి**



తప్ప తాగి మద్యం సేవించిన వారికి తప్పవు శిక్షలను ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ కుమార్, తెలిపారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో, కేసులకు సంబంధించి, యం సుష్మ (జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మజిస్ట్రేట్) ధర్మాసనంలో విచారణ అనంతరం ఐదుగురు నిందితులకు ఒక్క రోజు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 1,100/- జరిమానా విధించారు,అని, అన్నారు.తప్ప తాగిన వారిలో,గడ్డం లక్ష్మయ్య, వయసు: 42 సం., కులం: కుర్మ, వృత్తి: వ్యవసాయం, నివాసం: మల్లైపల్లి,రెడ్డి రాజేష్, వయసు: 45 సం., కులం: ముదిరాజ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: గోపాల్‌పేట్, సాయిలు, వయసు: 42 సం., కులం: ఎస్సీ మాల, వృత్తి: వ్యవసాయం, నివాసం: బ్రాహ్మణపల్లి బండమీది సాయిబాబు, వయసు: 45 సం., కులం: ముదిరాజ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: దావల్ మల్కాపల్లి కత్రోత్ రాజు, వయసు: 29 సం., కులం: ఎస్టీ, వృత్తి: వ్యవసాయం, నివాసం: పిప్పిరాయల్ తండా, హసన్‌పల్లి, నిజాంసాగర్, గ్రామాలకు చెందిన వారిని (జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మజిస్ట్రేట్) ధర్మాసనంలో విచారణ అనంతరం ఐదుగురు నిందితులకు ఒక్క రోజు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 1,100/- జరిమానా విధించారు,అని, ఎస్సై మహేష్ తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలన ఒక బాధ్యత

**-బాల్య వివాహాల విముక్తి ప్రచార రథాన్ని ప్రారంభించిన టీ నాగరాణి**

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**




బాల్య వివాహాలను నిర్మూలించడంలో ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా గుర్తించాలని డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ టి నాగరాణి అన్నారు. మంగళవారం సాధన స్వచ్ఛంద సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ సహకారంతో బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని ఎల్ ఎస్ సి ఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్ని దిశ సెక్రటరీ టి నాగరాణి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ఇప్పటికీ సమాజంలో అక్కడక్కడ బాల్యవివాహాలు జరుగుతున్నాయని వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని చెప్పారు. బాల్య వివాహాలను అరికట్టాలంటే ముందు వారి తల్లిదండ్రులకు సమాజంపై అవగాహన కలిగించి బాల్య వివాహాలు చేయడం వలన కలిగే అనర్థాలనువివరించినప్పుడే వాటిని అరికట్టవచ్చని తెలిపారు. సమాజంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ఈ సంస్థ చేపట్టిన ఈ కార్యక్ర మాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబెర్ స్వర్ణలత , డీసీపీవో స్రవంతి ,సాధన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రచార రథయాత్ర ముఖ్యంగా పాల్వంచ మండలం మాచారెడ్డి మండలం భిక్నూర్ మండలం సాధ శివ నగర్ మండలం లో ని గ్రామాలలో తిరుగుతుంది.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 72 వ జన్మదిన వేడుకలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దివిటి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో తీసుకెళ్లిన కెసిఆర్ సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పుడు మర్చిపోరని అన్నారు.కెసిఆర్ జన్మదినం వేడుకలను పార్టీ శ్రేణుల మధ్య జరుపు కోవడం సంతోషంగా ఉందన్నారు.అయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింలు,మైపాల్ రెడ్డి,రాములు,రవీందర్ నాయక్, నర్సింలు,యూసుఫ్,కాముని శ్రీనివాస్,పర్వయ్య, పరంధాములు, సాయికుమార్,ఈశ్వర్, యూసుఫ్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్. ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి




అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, RDO లు వీణ, పార్థ నరసింహా రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల్లో ప్రతిభా కనబరిచిన బాల్కొండ క్రీడాకారులు

**సూర్య బాల్కొండ:02**

14న నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్పు జిల్లాస్థాయి పోటీలలో బాల్కొండ విద్యార్థులు అత్యంత క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచినందుకు వారిని మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ బాల్కొండ మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ రమణ, బాల్కొండ మండల క్రీడల అభివృద్ధికారి రాజ్ కుమార్ , కేజీబీవీ ప్రత్యేక అధికారిని భవాని , జిల్లా పరిషత్ ఇంచార్జ్ జిల్లా పరిషత్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల బాల్కొండ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్ చందన, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు శోభ సింధుజ, గణేష్ రాధిక స్వర్ణలత సుజాత తదితరులు అభినందించారు వీరు రాష్ట్రస్థాయిలో కూడా రాణించి మండలానికి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన పక్షంలో ఒక్కొక్క టీంకు పదివేల రూపాయలను వ్యక్తిగతంగా తాను అందజేయనున్నట్లు మండల అభివృద్ధికి అధికారి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు జిల్లా స్థాయిలో మండల పేరు ప్రఖ్యాతలు నిలిపినందుకు గర్వంగా ఉందని ఆయన అన్నారుఈ నెల 19 నుంచి 23 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయిలో మంచి క్రీడా కౌశలాన్ని నైపుణ్యాన్ని ప్రదర్శించిన వారిని కూడా అభినందిస్తామన్నారు.

# గొప్ప మనసున్న మహారాజు కిశోర్ రెడ్డి

**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష విరాళం**

**సూర్య,లింగంపేట్**

విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు లక్ష రూపాయల విరాళం ఇచ్చిన గొప్ప మనసున్న మహారాజు ఎన్నారై లింగారెడ్డి గారి కిశోర్ రెడ్డి అని శెట్పల్లి సంగారెడ్డి గ్రామస్తులు పేర్కొన్నారు.మంగళవారం లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లొంకల్లపల్లి గ్రామానికి చెందిన లింగారెడ్డి అశోక్ రెడ్డి,కుమారుడు కిషోర్ రెడ్డి విరాళంగా లక్ష రూపాయల చెక్కును అందజేశారని పాఠశాల ఇన్చార్జి ప్రధానో




పాధ్యాయులు రాజ నర్సింహారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా విరాళ దాత తండ్రి అశోక్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని హై స్కూల్ హెచ్ఎం శేషయ్య పాఠశాల పిల్లలకు బెంచీలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పడంతో వారి కోరిక మేరకు స్పందించిన నా కుమారుడు కిషోర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా పాఠశాలకు బెంచీలు తెప్పియడం కొరకు లక్ష రూపాయలు చెక్కును విరాళంగా అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దివిటి రమేష్,మల్లారెడ్డి, యాదగిరి, బాబు,ఆనంద్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య నసురుల్లాబాద్.**

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి భారత్ రాష్ట్ర సమితి అధినేత కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని మంగళవారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా నస్రుల్లాబాద్ మండలంలోని నెమలి సాయిబాబా మందిరంలో కేసీఆర్ పేరున ప్రత్యేక అర్చన చేపట్టగా, పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలలో చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు అంజి రెడ్డి, మాజీ జెడ్పీటీసి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు గాండ్ల కృష్ణ,మట్ట రమేష్, సూరి, గుడిసెల నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, మైలారం మాజీ సర్పంచ్ మహేందర్, వెంకట్ సార్, లక్ష్మణ్, రమేష్, భూమయ్య, రాము కుమార్, సాయిలు, రాజు రాథోడ్, షఫీ, దత్తు అక్టర్, అల్లం రాములు, భాస్కర్, పోచయ్య, గంగాధర్, కార్తీక్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. కేసీఆర్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను నిలదీయండి

**సూర్య- బిక్కనూర్**

గ్రామాలలో బిఆర్ఎస్ నాయకు లను నిలదీయాలని, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు శ్రీధర్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. మంగళవారం మండలంలోని భాగిర్తపల్లీ గ్రామ బిజెపి నాయకులు ఇటీవల కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ గా గెల్పొందిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరికీ తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి అధ్యక్షుడు గంగయ్యగారి యాదగిరి, వార్డు సభ్యుడు గాంద్ర రాజకుమార్, పార్టీ సీనియర్ నాయకులు కుమార్ స్వామి మహేష్ తదితరులు ఉన్నారు.

## బిక్కనూరులో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో మంగళవారం అమావాస్య సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద అమావాస్య అన్న ప్రసాద సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు వారు వివరించారు.

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ డేలో ప్రతిభ చాటిన నిజామాబాద్ విద్యార్థులు

**- మార్చ్ ఫాస్ట్ లో ప్రథమ బహుమతి - అభినందించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**


**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని దోమలగూడలో గల ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ డేలో నిజామాబాద్ జిల్లా చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు. స్పోర్ట్స్ డే మార్చ్ ఫాస్ట్ లో అగ్రస్థానంలో నిలిచి మొదటి బహుమతిని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి చిన్నారులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ డే లో పాల్గొనేందుకు నిజామాబాద్ జిల్లా నుండి తరలివెళ్లిన 35 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలు మార్చ్ ఫాస్ట్ లో ప్రతిభను ప్రదర్శించి ప్రథమ బహుమతి దక్కించుకోవడం ఎంతో గొప్ప విషయం అని, జిల్లాకు ఇది గర్వకారణం అని కలెక్టర్ హర్షం వెలిబుచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని మాల్ తుమ్మెద గేటు వద్ద ఈనెల పదవ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధుడు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన సిద్ధిగారి భూమయ్య (75) అనే వృద్ధుడు ఈనెల 10న తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై మాల్ తుమ్మెద నుండి మండల కేంద్రం గోపాల్ పేట్ కు వెళ్తుండగా మాల్ తుమ్మెద గేటు వద్ద బోధన్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై టయోటా ఇన్నోవా కారు అతివేగంగా వచ్చి భూమయ్య వెళ్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో సిద్ధిగారి భూమయ్య తలకు గాయాలై తీవ్ర రక్తస్రావమైంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మెదక్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో తరలించారు. చికిత్స అనంతరం సిద్ధిగారి భూమయ్య ను ఈనెల 16న సోమవారం డిస్చార్జ్ చేసి మాల్ తుమ్మెద గ్రామానికి తీసుకొచ్చారు. 17న మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో సిద్ధిగారి భూమయ్య పరిస్థితి విషమించి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి, మృతుని కుమారుడు సిద్ధిగారి నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య మాక్లూర్**

మండలంలోని చిక్లీ గ్రామంలో పెద్దవాగు నుండి సాయంత్ర సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,రెవెన్యూ సిబ్బందితో దాడి చేసి ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు.అట్టి ట్రాక్టర్లపై తహసీల్దార్ ఆకుల శేఖర్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఆకుల శేఖర్ తెలిపారు.

## 8 మంది జూదరుల అరెస్ట్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని జల్దిపల్లి గ్రామంలో మంగళవారం 8 మంది జూదరుల అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ దీపక్ కుమార్ తెలిపారు.పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం మేరకు పేకాట స్థావరం పై దాడి చేసి 8 మందిని పట్టుకొని వారి నుండి 7 మొబైల్స్ 11360/-రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసునమోదు చేయడం జరిగిందాన్నారు.

## ఎద్దమల్లారెడ్డిలో మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

**సూర్య- బిక్కనూర్**

మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మంగళ వారం మండలంలోని పెద్ద మల్లా రెడ్డి గ్రామంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.